RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

బుధవారం 13 మే 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని
# సహించేది లేదు



- బాధ్యతాయుతంగా వ్యవహరించండి
- ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపైనా చర్యలు తప్పవు
- రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని దిశానిర్దేశం
- కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు పంపించాలని ఆదేశాలు
- ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్‌కు తరలించాలన్నారు. రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. - మిగతా3లో



## అప్పు పుట్టదు, సర్కార్
# పైసా విదిల్చదు

- వడ్డీలు, జీతాలు ఇవ్వలేని దుస్థితిలో జీహెచ్ఎంసీ
- బల్దియా నెత్తిన రూ.5 వేల కోట్లకు పైగా రుణభారం
- కష్టంగా మారిన కిస్తీల చెల్లింపులు
- ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి
- పెండింగ్ బిల్లుల కోసం రూ.300 కోట్ల బ్యాంకు రుణం

హైదరాబాద్

జీహెచ్ఎంసీ భారీగా ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయింది. దీన్ని ప్రభుత్వమే భరించాలంటూ సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) కమిటీ చేసిన సిఫార్సుకు ప్రభుత్వ మొండిచేయి చూపడం బల్దియాను మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అప్పులకు నెలవారీ కిస్తీలు చెల్లించడమే కష్టంగా ఉంది. జీహెచ్ఎంసీలో ఉద్యోగులకు జీతాలివ్వడం కూడా సమస్యగా మారిందని, ఇక పారిశుద్ధ్యం, రోడ్ల నిర్మాణం, పౌర సేవల సంగతేంటని జీహెచ్ఎంసీ భయపడిపోతోంది. గత సర్కారు హయాంలో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం పేరుతో పెద్దఎత్తున పైవంతెనలు, అండర్ పాస్‌లు నిర్మాణమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమం పేరుతో వరద నాలాలను నిర్మించారు. సీఆర్ఎంపీ (రహదారుల సమగ్ర నిర్వహణ కార్యక్రమం) పేరుతో ప్రధాన రహదారుల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. ఇలా ఈ మూడు కార్యక్రమాలకు జీహెచ్ఎంసీ ఐదు సార్లు - మిగతా3లో

## శబరిమల ఆచారాల్లో సంస్కరణ ల కావాలని ప్రజలు కోరితే- మేము అంగీకరిస్తాం

- శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళల పట్ల వివక్ష కేసులో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు
- ఈ సమస్యకు సామాజిక సంస్కరణలు అవసరమని ప్రజలందరూ ఏకతాటిపైకి వస్తే తాము అంగీకరిస్తామని వెల్లడి






## నీట్ పరీక్ష రద్దు

- సీబీఐ దర్యాప్తునకు ఆదేశం
- త్వరలోనే కొత్త తేదీలు ప్రకటిస్తామన్న ఎన్‌టీఏ
- మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్ష రద్దు చేయాలని ఎన్‌టీఏ నిర్ణయం
- చెల్లించిన ఫీజు రీఫండ్- సీబీఐ దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తామని వెల్లడి

## అసోం సీఎంగా హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకారం



- ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు
- అసోంలో వరుసగా మూడోసారి కొలువుదీరిన ఎన్‌డీఏ ప్రభుత్వం

2



## ప్రధాని అమృత్ కాలం దేశానికి విషంగా మారింది

- నీట్ రద్దుపై రాహుల్ గాంధీ ఫైర్
- నీట్ రద్దుతో 22 లక్షల మంది విద్యార్థుల కలలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన
- ప్రతిసారీ పేపర్ లీక్ మాఫియా శిక్ష లేకుండా తప్పించుకుంటోందన్న రాహుల్

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు
# ముహూర్తం ఫిక్స్!

- సొంతిళ్లు లేని వారికి రాష్ట్ర సర్కార్ గుడ్ న్యూస్..
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక ప్రకటన
- సొంతిళ్లు లేని నిరుపేదల కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు
- నియోజకవర్గమే యూనిట్‌గా స్థలాల గుర్తింపు
- ప్రభుత్వ భూమి అంగుళం కూడా అన్యాక్రాంతమైతే సహించేది లేదు




హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక ప్రకటన చేశారు. సొంతిళ్లు లేని నిరుపేదల కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పథకం అమలుకు సంబంధించిన విధివిధానాలను వెల్లడించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతను లాంఛనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే మొదటి విడతను విజయవంతంగా పూర్తి చేస్తోందని, దీనికి సంబంధించిన పూర్తి స్థాయి - మిగతా3లో




## తెలుగు రాష్ట్రాలకు తాగునీటి విడుదల

- కేఆర్ఎంబీ నిర్ణయం
- ముగిసిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం
- తెలంగాణ, ఏపీ తాగునీటి అవసరాల మేరకు నీటి విడుదలకు నిర్ణయం
- శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకు కుదిరిన అంగీకారం

హైదరాబాద్

తెలంగాణ, ఏపీ తాగునీటి అవసరాల మేరకు నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకు కేఆర్ఎంబీ అంగీకారం తెలిపింది. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీలు, తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి - మిగతా3లో



## బలపరీక్ష వేళ- అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో సీఎం విజయ్ భేటీ

- విజయ్‌కు మద్దతు ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన షణ్ముగం
- బలపరీక్ష నేపథ్యంలో షణ్ముగం, విజయ్ భేటీకి ప్రాధాన్యం

## ముళ్లకంచెకు భయపడేది లేదు

- సరిహద్దుల్లో బంగాల్ బాబ్డ్‌వైర్‌పై స్పందించిన బంగ్లా
- సరిహద్దులో కంచె నిర్మాణంపై బంగాల్ ప్రభుత్వం నిర్ణయం
- స్పందించిన బంగ్లాదేశ్
- సరిహద్దు భద్రత విషయంలో భారత్ మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని వ్యాఖ్య



# పదివేల కోసం ప్రాణాలే తీశారు..

**మద్యం మత్తులో.. మహిళా వ్యామోహంతో ప్రాణాలు పోగొట్టుకున్న కేశవ్**

**షాద్ నగర్ శివారు హత్య కేసును చేధించిన పోలీసులు**

**కేసును చేధించిన పోలీసులకు రివార్డులు అందించిన డిసిపి శిరీష**

**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 12:** జేబులో ఉన్న పదివేల రూపాయల కోసం ఓ మహిళతో సహా ఇద్దరు వ్యక్తులు ఒక వ్యక్తిని దారుణంగా చంపిన సంఘటన షాద్ నగర్ శివారులో వెలుగు చూసింది. ఈ హత్య దంతాన్ని అత్యంత వేగంగా దర్యాప్తు చేసి మొత్తానికి పోలీసులు సేవించారు. ఈ కేసులో నిందితులైన పులం గోవిల బజార్ అన్న, బైన్ల యాదమ్మలను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. కేసు వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సర్దార్ నగర్ కు చెందిన శ్రీనివాసరావు ఫామ్ హౌస్ లో పనిచేసే కేశవులు ఈనెల 9వ తేదీన మధ్యాహ్నం యజమాని దగ్గర 50,000 తీసుకొని పరిగి వెళ్ళాడు. తమ భూమికి సంబంధించిన వివాదంలో లాయర్ తో మాట్లాడి రూ. 40000 చెల్లించి పదివేలు జేబులో పెట్టుకొని పరిగి నుంచి రాత్రి 8:30 కి తిరుగు ప్రయాణమయ్యాడు. 9:30 కి షాద్ నగర్ బస్టాండ్ లో దిగి భార్య పద్మకు తాను ఇంటికి వస్తున్నట్లు చెప్పాడు. తరువాత ఆమె ఎంత ఫోన్ చేసినా స్పందించలేదు. అయితే మరుసటి రోజు వీర్లపల్లి వెళ్లే మార్గంలో ఓ వెంచర్లో అతని మృతదేహం కనిపించింది. దీని విచారణ చేపట్టిన పోలీసులు అతను కేశవులుగా గుర్తించి భార్య పద్మక్క సమాచారం అందించారు. ఇక్కడి నుంచి కేసు విచారణ ప్రారంభమైంది. ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సీఐ సీతారాం ఈ కేసు విచారణ చేపట్టారు. ఇలా వెలుగులోకి.. నిందితుడు అక్కడే వదిలేసిన రక్తపు మరకలతో ఉన్న షర్టు ద్వారా పోలీసులు అతడిని గుర్తించి అదుపులోకి తీసుకోవడంతో అసలు వివరాలు వెలుగులోకి వచ్చాయి. పరిగణించి 9:30 కి షాద్ నగర్ బస్టాండ్ లో దిగిన కేశవులు సమీపంలో ఉన్న లక్కీ వైన్స్ వద్దకు వెళ్లి మద్యం సేవించాడు. అక్కడ అతనికి పుల్లం గోవిల బజరన్న పరిచయం అయ్యాడు. అతని వద్ద డబ్బులు ఉన్నాయని గుర్తించి వాటిని ఎలాగైనా కొట్టివేయాలని పథకం రచించాడు. పరిచయం పెంచుకొని కలిసి మద్యం సేవించారు. ఆ తర్వాత బయటకు వచ్చింది నిలబడక అదే సమయానికి బైన్ల యాదమ్మ అనే మహిళ అక్కడ మద్యం తీసుకునేందుకు వచ్చింది. ఆమెను చూసి కేశవులు మనసుపడ్డాడు. అది గ్రహించిన భజరన్న అతన్ని ఉచ్చులోకి దించాడు. ఆమెతో వెయ్యి రూపాయలు బేరమాడి ఇద్దరిని తీసుకొని వీర్లపల్లి రోడ్డులో గల ఓ వెంచర్లోకి తీసుకువెళ్లాడు. అక్కడ యాదమ్మ ను చాటుకు తీసుకువెళ్లి అతడిని చంపేస్తే మరో వెయ్యి అదనంగా ఇస్తానని చెప్పి



ఆశపెట్టాడు. అలా అక్కడున్న బండరాయితో మోది యాదమ్మ సహకారంతో కేశవులు ను చంపేసి అతని దగ్గర ఉన్న డబ్బులు దొంగిలించి పరారయ్యాడు. అదే రోజు రాత్రి గద్వాలకు వెళ్లి మరసటి రోజు తిరిగి వచ్చాడు. అప్పటికే షాద్ నగర్లో అతను ఉంటున్న ఇంటి వద్ద మకాం వేసిన పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. అనంతరం అతని వద్ద నుంచి 3900 స్వాధీనం చేసుకున్నారు. అతనితో పాటు యాదమ్మను కూడా అరెస్టు చేసి రిమాండ్కు పంపారు. పోలీసులకు రివార్డులు.. ఈ కేసును విజయవంతంగా చేదించిన పోలీసులను షాద్ నగర్ డిసిపి శిరీష అభినందించారు. కేసులో అత్యంత వేగంగా పురోగతి సాధించిన పోలీసులకు ఆమె రివార్డులు అందించారు..

# కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

-మొదటిపేజీ తరువాయి

ధాన్యం సేకరణలోని సమస్యలపై వివరాలను తెలుసుకున్నారు. గత కొద్ది రోజులుగా ధాన్యం సేకరణలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర జాప్యం జరుగుతుందని రైతన్నలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీఎం పూర్తి వివరాలను ఆయా జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

**లారీలు అందుబాటులో ఉండాలి**

సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు సరిపడా లారీలను అందుబాటులోకి తీసుకురాని కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలని ఆదేశించారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రతి అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. ఈ పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపైనా చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గిడ్డంగుల సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

**ధాన్యం సేకరణ సాఫీగా జరగాలి**

సేకరించిన ధాన్యాన్ని తాత్కాలికంగా రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్‌కు తరలించాలని సీఎం సూచించారు. వెసులుబాటు ఆధారంగా అక్కడి నుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దని చెప్పారు. అవసరమైన చోట పోలీసుల సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్?కు నివేదికలు పంపాలని



తెలిపారు.

అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలన్నారు. ధాన్యం లోడింగ్ లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని సీఎం తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు.

కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. జిల్లాల్లో ఎక్కడ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు కొంత మంది ధాన్యాన్ని తెలంగాణలో కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారని, దీంతో కొన్నిచోట్ల సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు ధాన్యం తీసుకురాకుండా సంబంధిత జిల్లా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

# బండి విషయంలో సీఎం ఎంట్రీ...

**కరీంనగర్ :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఒక మైనర్ బాలిక పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడ్డారన్న ఆరోపణలు, దానిపై నమోదైన కేసులు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ ఉదంతాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బాధితులకు న్యాయం చేయడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ కేసు నమోదులో జరిగిన జాప్యంపై సీఎం రేవంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. దీనిపై డీజీపీ సీవీ ఆనంద్‌ను స్వయంగా పిలిపించి వివరణ కోరారు. ఈ నెల 8నే బాధితులు ఫిర్యాదు చేసినప్పటికీ, నిందితులపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరగడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసు యంత్రాంగం భద్రతా ఏర్పాట్లలై నిమగ్నమైందని, అందుకే జాప్యం జరిగిందని డీజీపీ సీవీ ఆనంద్ వివరణ ఇచ్చారు. కేసు పూర్వాపరాలను నిశితంగా పరిశీలించిన ముఖ్యమంత్రి, తక్షణమే సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపాలని, ఎక్కడా సాక్ష్యాలు తారుమారు కాకుండా పారదర్శకమైన నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. "న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని" అధికారులను హెచ్చరించారు. తన 17 ఏళ్ల కుమార్తెను భగీరథ్ వేధిస్తున్నాడంటూ ఓ తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో పేట్‌బషీరాబాద్ పోలీసులు రంగంలోకి దిగారు. బాధితురాలు మైనర్ కావడంతో నిందితుడిపై కఠినమైన సెక్షన్లను ప్రయోగించారు. బాలికపై లైంగిక వేధింపులు, అనుచిత ప్రవర్తన వంటి అంశాల ఆధారంగా ఈ అభియోగాలు మోపారు. కేసు విచారణ సాగుతుండగానే ఈ ఉదంతం మరో



మలుపు తిరిగింది. సదరు బాలిక తల్లిదండ్రులు తనను డబ్బుల కోసం బెదిరిస్తున్నారంటూ భగీరథ్ కరీంనగర్ పోలీసులను ఆశ్రయించారు. తన ప్రతిష్ఠను భంగం కలిగించేలా బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కరీంనగర్ టూటౌన్ పోలీసులు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. దీంతో ఈ కేసు ఇరుపక్షాల ఫిర్యాదులతో క్లిష్టంగా మారింది. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించినట్లు తెలుస్తోంది. కమిషన్ చైర్‌పర్సన్ సీతాదయాకర్ రెడ్డి ఇప్పటికే సైబరాబాద్ సీపీ నుంచి పూర్తి స్థాయి నివేదికను తెప్పించుకున్నారు. దీనిపై లోతైన విచారణ జరిపేందుకు కమిషన్ ఒక ప్రత్యేక బెంచ్ ను ఏర్పాటు చేసింది. బాలిక భద్రత, మానసిక స్థితిని దృష్టిలో ఉంచుకుని కమిషన్ విచారణను వేగవంతం చేయనుందిముఖ్యమంత్రి నేరుగా జోక్యం చేసుకోవడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. రాబోయే 24 గంటల్లో ప్రత్యేక బృందాలు బాధితులు, సాక్షుల నుంచి వాంగ్మూలాలను సేకరించనున్నాయి. బాధితురాలి స్టేట్‌మెంట్ ఆధారంగా ఈ కేసులో తదుపరి అరెస్టులు లేదా ఇతర చర్యలు ఉండవచ్చు. రాజకీయంగా కూడా ఈ అంశం కాక రేపుతోంది. విచారణ పారదర్శకంగా జరగాలని అధికార పక్షం అంటుంటే, రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తమ కుమారుడిని ఇరికించారని బీజేపీ శ్రేణులు భావిస్తున్నాయి. ఏది ఏమైనా, చట్టం తన పని తాను చేసుకుపోతుందని, శాంతిభద్రతల విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఆమ్ ఆద్మీ పార్టీ ( ఏ ఏ పి ) - తెలంగాణ



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ 12/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. వేదిక. నిర్మల్ జిల్లా లిలిఅంశం: బండి సంజయ్ కుమారుడిపై ఫోక్సో (పోకసో ) కేసు – కాంగ్రెస్, బీజేపీల 'అపవిత్ర పొత్తు'ను ఎండగడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ.నిర్మల్ జిల్లా బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమారుడిపై నమోదైన తీవ్రమైన ఫోక్సో (పోకసో ) కేసులో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. చట్టం ముందు అందరూ సమానమే అని చెప్పే పాలకులు, రాజకీయ పలుకుబడి ఉన్న వారి విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ హైదర్ ప్రశ్నించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ క్రింది అంశాలను లేవనెత్తారు: . రాజకీయ రక్షణ:ఫోక్సో వంటి కఠినమైన చట్టం కింద కేసు నమోదైనప్పటికీ, నిందితుడిని ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడం వెనుక కాంగ్రెస్, బీజేపీల మధ్య ఉన్న అంతర్గత అవగాహన స్పష్టంగా కనిపిస్తోంది.

అపవిత్ర పొత్తు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో ఉన్న బీజేపీతో కుమ్మక్కై, ఒకరి తప్పులను మరొకరు కప్పిపుచ్చుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. చట్టాన్ని విస్మరించడం సామాన్యుల విషయంలో కఠినంగా వ్యవహరించే పోలీసులు, ఒక అగ్రనేత కుమారుడి విషయంలో నిబంధనలను ఎందుకు తుంగలో తొక్కుతున్నారని ప్రశ్నించారు. ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్ట్ చేసి, నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తోంది. వైఖరి స్పష్టం కాంగ్రెస్ మరియు బీజేపీల ఈ డ్రామాను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, కేవలం రాజకీయ లబ్ధి కోసం నేరస్తులను కాపాడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని సయ్యద్ హైదర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ బాధ్యులు వసంతరావు (నిర్మల్ జిల్లా స్పోర్ట్స్ పర్సన్), బైండ్ల శ్రీనివాస్ (నిర్మల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్), వినోద్ కుమార్ (నిర్మల్ జిల్లా జనరల్ సెక్రెటరీ), అబ్దుల్ సాదిక్(నిర్మల్ జిల్లా ట్రెజరర్), మెరుగు రాజన్న (నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జ్), షేక్ ఇమామ్ (లక్ష్మణచంద ఇంచార్జ్) మరియు అరవింద్. తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. తక్షణమే నిందితుడిని అరెస్ట్ చేయకుంటే ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. ఇట్లు, సయ్యద్ హైదర్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ, ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ.

## నిర్మల్ జిల్లా చిట్యాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 'ఈషా పెరాలసిస్ సెంటర్'

**31.05.2026 రోజున ఉదయం 10.00 గంటల ప్రారంభోత్సవ**



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ 12/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. కార్యక్రమానికి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నీ నిర్వాహకులు మర్యాదపూర్వకముగా కలిసి ఆహ్వానించారు. ?ఈషా పెరాలసిస్ సెంటర్ ప్రతినిధులు డాక్టర్ విశ్వేశ్వర్, ప్రసాద్ మరియు నవీన్ రెడ్డిలు మాజీ మంత్రిని కలిసి, సెంటర్ ద్వారా పక్షవాతం బాధితులకు అందించనున్న వైద్య సేవల గురించి వివరించారు. అనంతరం వారికి మొక్కను అందజేసి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను సమర్పించారు.

## వేసవి దృశ్యా ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్న గ్రామ సర్పంచ్ కార్యదర్శి



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేదీ 12/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్.చాక్ పల్లి గ్రామంలో నీటి ఎద్దడి నివారణ కోసం గ్రామపంచాయతీ నుండి తక్షణ చర్యలు చేపట్టారు గ్రామ సర్పంచ్ మాదరి సుధాకర్ పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో వార్డు లో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు వేసవి దృశ్య నీటిని పొదుపుగా వాడుకోవాలని గ్రామస్తులు నీటి సమస్యలు ఉంటే తక్షణం పాలకవర్గం దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు

మహాన్ న్యూస్

# పాత జ్ఞాపకాలు పాత స్నేహితులు స్వర్గీయులు ప్యారి కంపెనీ మేనేజరుగా పనిచేసిన ప్రసాద్ గారితో కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** పాత జ్ఞాపకాలు పాత స్నేహితులు స్వర్గీయ నా ప్రాణ స్నేహితుడు ప్యారి కంపెనీలో ఒక మేనేజర్ గా పనిచేసిన అన్న ప్రసాద్ గారు ప్రస్తుతం స్వర్గస్తులైనారు వారి యొక్క జ్ఞాపకాలను నా వద్ద వదిలి వెళ్ళినాడు అందుకే నేను మరొక్కసారి పాత జ్ఞాపకాలను పాత స్నేహితులను పాత రోజులను మీ అందరి ముందు తెలియపరుస్తా ఉన్నాను 1996లో నేను మరియు నాతో పాటు అన్న అల్లాడి శ్రీనివాస్ గారు వారితో పాటు అడ్డగట్ల ప్రభాకర్ గారు వారితో పాటు భాస్కరభట్ల చంద్రమౌళి గురు స్వామి గారు వారితో పాటు ప్యారి చాక్లెట్ కంపెనీ లో మేనేజర్ గా పనిచేసిన ప్రసాద్ గారు మేమిద్దరం కూడా హరిద్వార్ రిషికేశ్ లో రోప్ వే బకెట్లో ఇద్దరము కూర్చుని సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఆ యొక్క రూపువే పైనే వెళ్లినామని చెప్పడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను ఆ రోజులు ఆ తీపి జ్ఞాపకాలు అప్పటి రోజులు గోల్డెన్ డేస్ అనగా బంగారు రోజులు డైమండ్ డేస్ అనగా వజ్రాల రోజులు మరి మేమందరం కూడా 1996లో బేగంపేట్ విమానాశ్రయం నుండి ఇండియన్ ఎయిర్లైన్స్ విమానంలో అన్న గారి ఆధ్వర్యంలో అల్లాడి శ్రీనివాస్ గారి యొక్క ఆధ్వర్యంలో నేను నాతో పాటు స్వర్గీయ అడ్డగట్ల ప్రభాకర్ అన్నగారు వారితో పాటు భాస్కరభట్ల చంద్రమౌళి గురు స్వామి వారితో పాటు నా అన్న నాకు జీవితాన్నిచ్చిన అల్లాడి శ్రీనివాస్ అన్నగారు వారితో పాటు ప్యారి ప్రసాద్ గారు మేమందరం కూడా భాస్కరభట్ల చంద్రమౌళి గురు స్వామి యొక్క ఆశీస్సులతో వారి యొక్క ఆశీర్వాదాలతో మేమందరం కూడా ఇండియన్ ఎయిర్లైన్స్ విమానంలో న్యూఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో దిగిన తర్వాత అప్పటి ప్రధాన మంత్రివర్యులు స్వర్గీయ పీవీ నరసింహారావు గారి యొక్క కుమారుడు పివి రంగారావు గారు అప్పుడు టెలి కమ్యూనికేషన్ మంత్రిగా పదవులు నిర్వహిస్తున్న సమయంలో వారి యొక్క గురువుగారు మా యొక్క గురువుగారు భాస్కరభట్ల చంద్రమౌళి గురు స్వామి యొక్క ఆధ్వర్యంలో మా అందరికీ కూడా ప్రోటోకాల్ సెక్యూరిటీని పంపించి కరోల్ బాగ్ లో మాకు ఒక ఫైవ్ స్టార్ హోటల్లో మా అందరికీ వసతి మరియు భోజన సౌకర్యం బస చేయుటకు లగ్జరీ రూమ్ లు మాకు ఇప్పించిన పివి రంగారావు గారు మరియు మాకు అక్కడ సకల సౌకర్యాలు కల్పించిన పీవీ రంగారావు గారికి నమస్సుమాంజలులు తెలియజేస్తూ మీ యొక్క తండ్రిగారు స్వర్గీయ పీవీ నరసింహారావు గారు అప్పటి ప్రధాన మంత్రివర్యులు పీవీ నరసింహారావు గారు అప్పటి ప్రతిపక్ష నాయకులు స్వర్గీయ అటల్ బిహారి వాజ్పాయ్ గారు అప్పటి సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యులుగా మొట్టమొదటిసారి సికింద్రాబాద్ నుండి గెలుపొందిన మా బీసీ బిడ్డ మా కురుమ బిడ్డ మా యాదవ్ బిడ్డ అన్నగారు బండారు దత్తాత్రేయ గారు ఆరోజు మాకు ఆదిత్యము ఇచ్చి వారి యొక్క నివాసములో మా అందరికీ భోజనము ఏర్పాటు చేయించి మా అందరికీ భోజనాలు పెట్టించి వడ్డించిన నా అన్నగారు ప్రస్తుతం మాజీ గవర్నర్ గారు బండారు దత్తాత్రేయ గారు అని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరి అప్పుడు నేను కేంద్ర ప్రభుత్వం లోని చిన్న పరిశ్రమల శాఖ మంత్రిగా ఉండినటువంటి డాక్టర్ తంగబాలుగారు నుండి శ్రమశక్తి అవార్డును తీసుకోవడం జరిగింది మరియు ఆ రోజులలో ఆ యొక్క రోజులు ఒక బంగారు రోజులు ఒక వజ్రాల రోజులు ప్రస్తుతం రాజకీయాలు భ్రష్టు పట్టినవి అప్పుడు స్వర్గీయ ఎన్ టి రామారావు గారి యొక్క తెలుగుదేశం ప్రభుత్వంలో




బీసీలకు ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలకు ఆదివాసి వర్గాలకు అట్టడుగు వర్గాలకు అందరికీ కూడా సముచిత న్యాయం కల్పించిన కనిపించే దేవుడు స్వర్గీయ ఎన్టీ రామారావు గారు అని మరొక్కసారి మీ అందరితో పాలుపంచుకుంటున్నాను అప్పుడు నేను మహేశ్వరం మండలానికి మండల పార్టీ టిడిపి అధ్యక్షునిగా సేవలు అందించినాను అప్పుడు మా మండల వాసి మా గ్రామవాసి మా బీసీ బిడ్డ మా గీత బిడ్డ గౌరవనీయులు తుల్లా దేవేందర్ గౌడుగారు హోం శాఖ మాత్యులుగా రెవెన్యూ శాఖ మాత్యులుగా సహకార శాఖ మాత్యులుగా ఎన్నో పదవులు పొందిన మా బీసీ సమాజానికి మా బీసీ జాతికి అందరికీ అన్ని వర్గాల వారికి సేవలు అందించిన తుళ్ళ దేవేందర్ గౌడ్ గారికి వారి యొక్క పాదాలకు నమస్కరిస్తూ అన్న మీరు బిసి సమాజానికి బీసీల అభ్యున్నతికి దేవుడు ఎవరు అంటే దట్ ఇస్ దేవేందర్ గౌడ్ అని నేను సగర్వంగా చెప్పుకుంటాను మీ అందరి అభిమానిని ప్రజాసేవకుడిని బీసీ ఉద్యమ నాయకుడిని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ మహేశ్వరం

## పరికిపండ్ల నరహరి గారికి అభినందనలు మీ కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** మా పద్మశాలి ముద్దుబిడ్డ వరంగల్ వాసి హసన్పర్తి వాసి మా జాతి బిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ ఒక మారుమూల గ్రామం నుండి అంచలంచలుగా ఎదుగుతూ ఒక ఐఏఎస్ ఆఫీసర్ గా నేడు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనే మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో భారత దేశ స్థాయి అధికారిగా నియమితులైన నా పద్మశాలి ముద్దుబిడ్డ డాక్టర్ పరికి పండ్ల నరహరి గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మా పద్మశాలి జాతిలో ఒక పద్మమువలె వికసించి ప్రస్తుతం నేడు భారతదేశంలోనే ముఖ్య అధికారిగా గుర్తింపు పొందిన ఐఏఎస్ పరికి పండ్ల నరహరి గారు కేంద్ర ప్రభుత్వంలోనే గౌరవ ప్రధానమంత్రి వర్యులు మోడీ గారికి అత్యంత సన్నిహితునిగా అత్యంత నమ్మకస్తునిగా మరియు గౌరవ హోంశాఖ మాత్యులు అమిత్ షా గారి యొక్క అండదండలతో ఈరోజు మీరు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భారత గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖలో భూ వనరుల విభాగంలో సంయుక్త కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా గౌరవ పరికిపండ్ల నరహరి గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మీరు మరిన్ని ఉన్నత పదవులు పొంది మా పద్మశాలి సమాజానికి మా నేత సమాజానికి మా చేనేత సమాజానికి చేయూతనిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఆదివాసి వర్గాలకు అట్టడుగు వర్గాలకు అందరికీ కూడా సముచిత న్యాయం కల్పించి మీ యొక్క కేంద్ర ప్రభుత్వం నుండి మా అందరికీ తగు న్యాయం చేయాలని చేస్తారని చేసి తీరుతారని ఆ యొక్క పట్టుదల ఆ యొక్క దృఢ సంకల్పం మీ వద్ద ఉన్నది అందువలననే అంచలంచెలుగా ఎదుగుతూ ఒక భారత దేశ అధికారిగా ఆ భగవంతుడు మిమ్మల్ని ఇంకా అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే మీ సోదరుడు మీరు ఎప్పుడు వచ్చినా కూడా షామీర్పేట లోని మీ యొక్క గెస్ట్ హౌస్ లో కలిసి మీయొక్క ఆశీర్వాదాలు పొందే కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ మహేశ్వరం

## నాయిని నర్సింహా రెడ్డి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ నాయిని నరసింహారెడ్డి గారి జయంతి తెలంగాణ రాజకీయ నాయకుడు మంత్రి కార్మిక నాయకుడు వీరి యొక్క జననం, 12,5,1934, రోజున జన్మించినాడు మరియు వీరి యొక్క మరణం, 22,10,2020, ఆ రోజున తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు మాజీ మంత్రి కార్మిక నాయకుడు అందరికీ సుపరిచితుడు అయిన నాయిని నరసింహారెడ్డి గారు తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుండి 18 వరకు తెలంగాణ రాష్ట్ర మొదటి హోం శాఖ మంత్రిగా పనిచేశాడు వ్యక్తిగత వివరాలు, 12,5,1934, నేరేడు గొమ్ము నల్లగొండ జిల్లా తెలంగాణ రాష్ట్రం వీరి యొక్క మరణము రోజు వరకు 86 సంవత్సరములు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం వీరి యొక్క జీవిత భాగస్వామి నాయని అహల్య రెడ్డి రాజకీయ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి సంతానం నాయిని రాజేందర్ రెడ్డి కుమారుడు కుమార్తె సమతా రెడ్డి వీరి యొక్క తల్లి తండ్రులు దేవయ్య రెడ్డి తండ్రి సుభద్రమ్మ తల్లి దంపతులకు నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం దేవరకొండ నియోజకవర్గం తాలూకా నేరేడు గొమ్మ గ్రామంలో జన్మించినాడు నరసింహారెడ్డికి అహల్య తో వివాహం జరిగింది వీరికి ఒక కూతురు సమతా రెడ్డి ఒక కుమారుడు దేవేందర్ రెడ్డి ఉన్నారు ట్రేడ్ యూనియన్ లీడర్ గా మొదట హమాలీ తోపుడు బండ్ల కార్మికుల సమస్యలపై పోరాడాడు వీఎస్టి ఐడియల్ హెచ్ఎంటి గంగప్ప కేబుల్స్ మోడ్రన్ బేకరీ వంటి కంపెనీల్లో కార్మిక సంఘం నేతగా ఎన్నికయ్యాడు సికింద్రాబాద్ హాకర్స్ యూనియన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్లకు అధ్యక్షుడిగా వి ఎస్ టి కార్మిక సంఘం నేతగా అనేక సార్లు ఎన్నికయ్యాడు 1975లో దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో నరసింహారెడ్డి గారిని అరెస్టు చేసి 18 నెలల పాటు ముషీరాబాద్ జైల్లో ఉంచగా ఎమర్జెన్సీ తరువాత విడుదల అయ్యాడు తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు అనంతరం 2001లో కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరాడు తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో కేసీఆర్ వెన్నంటే ఉండి ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించినాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్ నుంచి టీఆర్ఎస్ పార్టీ వైదొలిగిన సమయంలో అమెరికాలో ఉన్న నాయిని అక్కడి నుంచే నేరుగా తన రాజీనామా పత్రాన్ని గవర్నర్కు పంపించాడు నాయిని నరసింహారెడ్డి గారి మరణం కరోనా సోకడంతో 2020 సెప్టెంబర్ లో బంజారాహిల్స్ లోని ఓ ఆసుపత్రిలో నాయిని నరసింహారెడ్డి చికిత్స పొందాడు కోవిడ్ నెగటివ్ వచ్చినప్పటికీ ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ రావడం వలన అక్టోబర్ 12న జూబ్లీహిల్స్ లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 2020 అక్టోబర్ 22న రాత్రి 12 గంటల 20 నిమిషములకు మరణించినాడు అర్ధరాత్రి నేడు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ మహేశ్వరం

## రిషి సునక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు జన్మదినము జరుపుకుంటున్న భారతదేశానికి అల్లుడు అగు రిషి సునక్ గారి జన్మదినము సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు తెలియపరుస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క జననము, 12,5,1980,, ఆ రోజున జన్మించిన రిషిసునక్ బ్రిటిష్ రాజకీయ నాయకులు ప్రస్తుతం బ్రిటిష్ ప్రధాని 2019 నుండి 2020 వరకు ప్రధాన కార్యదర్శిగా 20-20 నుండి 2022 వరకు ఆర్థిక మంత్రిగా పనిచేశారు కన్జర్వేటర్ పార్టీ నుండి 2015లో రిచ్మండ్ మార్ష్ పార్లమెంటు సభ్యుడు ఎంపీగా ఎన్నికయ్యారు 2022 అక్టోబర్ 24 రోజున భారత సంతతికి చెందిన తొలి బ్రిటిష్ ప్రధానమంత్రిగా నియమితులయ్యాడు వ్యక్తిగత వివరాలు , 12,5,1980, రోజున వీరి యొక్క జననము ప్రస్తుతం వీరి యొక్క వయసు 46 సంవత్సరములు నివాసం ఇంగ్లాండ్ రాజకీయ పార్టీ కంజాన్వేటర్ పార్టీ జీవిత భాగస్వామి అక్షతమూర్తి వివాహము 2009 బంధువులు ఎన్ ఆర్ నారాయణ మూర్తి మామయ్య సుధా మూర్తి అత్తయ్య రోహన్ మూర్తి బావమరిది వీరి సంతానం కృష్ణసునక్ అనుష్క సునక్ జననం విద్యాభ్యాసం 1980 మే 12న ఇంగ్లాండ్ లోని సౌత్ ఆఫ్త టన్లో జన్మించినాడు ఆయన పూర్వీకులు పంజాబ్ కు చెందినవారు ఋషి పూర్వీకులు తూర్పు ఆఫ్రికాకు వలస వెళ్లి అనంతరం యు కె కు వెళ్లి అక్కడనే స్థిరపడ్డారు రుషి తండ్రి కెన్యాలో జన్మించగా తల్లి ఉష టాంజానియాలో పుట్టారు రుషి సునాక్ స్టోన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ పూర్తి చేసినాడు కృషి సునాక్ తాను చదువుకున్న రోజుల్లో కొంత కాలం పాటు కన్జర్వేషన్ పార్టీలో ఇంటర్ షిప్ చేసి 2014లో రాజకీయాల్లోకి వచ్చి 2017లో జరిగిన బ్రిటన్ పార్లమెంటు ఎన్నికల్లో రిచ్మండ్ నుండి ఎంపీగా గెలిచినాడు ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో కూడా రెండవసారి ఎంపీగా గెలిచినాడు 2019లో కన్జర్వేటివ్ పార్టీ నాయకత్వం ఎన్నికల్లో బోరిస్ జాన్సన్ కు మద్దతు తెలిపి బోరిస్ జాన్సన్ ప్రధానిగా ఎన్నికయ్యాడు రిషికి ఆర్థిక శాఖ లో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినాడు ఆయన 2020 ఫిబ్రవరిలో వైస్ ఛాన్సర్గా పదోన్నతి అందుకొని అదే ఏడాది మార్చ్ లో పార్లమెంటులో ఆర్థిక మంత్రిగా తొలి బడ్జెట్ను ప్రవేశపెట్టినాడు వీరి వివాహం ఋషి సునాత్ ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కుమార్తె అక్షిత మూర్తిని 2009 లో మే లో వివాహం చేసుకున్నాడు ఋషి సునాక్ అక్షిత దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు నేడు వీరి యొక్క జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు భారతదేశ సంతతికి చెందిన అల్లుడుగా మరియు ఇన్ఫోసిస్ నారాయణమూర్తి గారి అల్లుడుగా సుధా మూర్తి గారి అల్లుడుగా మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం


## స్వామి గౌడ్ ధర్మపత్ని మనోరమ్మ గార్ల పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మీ తమ్ముడు కర్నాటి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న పెద్దలు కనక మామిడి స్వామి గౌడ్ గారు ధర్మపత్ని మనోరమ్మ గార్ల పెళ్లిరోజు సందర్భంగా అభినందనలు శు భాకాంక్షలు తెలియపరుస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం అన్నగారు తెలంగాణ రాష్ట్ర తొలి దశ మలిదశ ఉద్యమకారుడు తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన బీసీ బిడ్డ మరియు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి శాసనమండలి చైర్మన్ గా ఎన్నుకోబడిన మా బీసీ బిడ్డ మా గౌడ బిడ్డ కనకమామిడి స్వామి గౌడ్ అన్నగారు ఒక గీత కార్మిక నాయకునిగా మంచి పేరు పొందిన మీరు మరియు నేడు పెళ్లిరోజు జరుపుకుంటున్న మా అన్న గారికి మా వదిన గారికి మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మా స్వామి గౌడ్ అన్నగారు నేను మహేశ్వరంలో ఏ దావత్ చెప్పిన మా ఇంటిలో ఏ శుభకార్యం జరిగిన అన్నగారు ముందుండి కార్యక్రమాన్ని నడిపించిన నా అన్న స్వామి గౌడ్ గారు మరియు నా యొక్క పుట్టినరోజు సందర్భంగా అన్నగారు అందరి కంటే ముందు వచ్చి ఆరోజు కేసీఆర్ గారి వద్ద ఏదో అత్యవసర సమావేశం ఉన్నదని ఉదయం తొమ్మిది 9 గంటలకే వచ్చి నాకు శాలువాతో సన్మానించి నాకు ఆశీర్వాదాలు ఇచ్చిన అన్నగారిని ఇప్పుడు కాదు ఎప్పుడు మరువలేను మరువజాలం ఎందుకనగా అన్నగారు గీత కార్మికుడు మరియు నేను నేత కార్మికుని అన్నగారు చెట్టుకు గీస్తే మేము బట్టలు నేస్తాము రెండు ఒకటే ఒకటి గీత రెండవది నేత అని చెప్పడానికి సంతోషిస్తున్నాను ప్రస్తుతం అన్నగారి యొక్క వయసు 71 సంవత్సరములు అన్నగారి యొక్క తల్లితండ్రులు తల్లి నరసమ్మ తండ్రి లక్ష్మయ్య వీరు కిస్మత్ పుర అనే గ్రామంలో జన్మించినాడు వీరి ఇంటి పేరు కనక మామిడిగా పేరుగాంచిన కనకమామిడి స్వామి గౌడ్ వీరు ఒక చిన్న గ్రామం కనక మామిడి అనే గ్రామం నుండి అంచలంచలుగా ఎదుగుతూ తెలంగాణ తొలి రాష్ట్రంలోనే ఒక శాసనమండలి చైర్మన్ గా సేవలందించిన మా అన్న గారికి మరియు వదిన గారికి మీ ఇద్దరికీ మరొక్కసారి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ ఇద్దరూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ మహేశ్వరం

## నర్సుల దినోత్సవం

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేదీ 12/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. మానవతా సేవలో మార్గదర్శకులైన నర్సులకు వందనం..ప్రజారోగ్య సంరక్షణలో వారి సేవలు అద్వితీయం, అసమానం..ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు ఆద్యురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ గారికి నివాళులు అర్పిస్తూ..అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా సేవా మూర్తులందరికీ శు భాభినందనలు




## కొందుర్గు మండల కేంద్రంలో ఘనంగా హనుమాన్ జయంతి శుభ యాత్ర??

శోభయాత్రలో పాల్గొన్న
కొందుర్గు సర్పంచ్ చౌడాపురం ప్రభాకర్.
కొందుర్గు మండల జుఇ.గ్రాజ రామకృష్ణ.

**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 12:** కొందుర్గు మండల పోలీస్ శాఖ అధికారులు.లి కులామతాలకు మరియు పార్టీలకు అతితంగా జరిగిన ఈ యొక్క శోభయాత్ర మండల కేంద్రంలో చూడముచ్చటగా కన్నుల పండుగగా వెల్లివిరిసింది. లిప్రతి యేటా ఇలాగే ప్రతి పండుగను ఇలాగే వ్యక్తిగత సోదరాభవంతో జరుపుందామని మండల నాయకులు. యువకులు.ఆనంద శుభ సందర్భంగా భక్తితో హర్షం వ్యక్తం చేసారు.



## తంగడపల్లిలోని హనుమాన్ జయంతి వేడుకలు

**చేవెళ్ల,మే 12,(టుడేస్ న్యూస్)**



తంగడపల్లి గ్రామంలోని దశావతార సహిత వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణం లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు నడదూర్ వెంకటాచార్యులు మాట్లాడుతూ... వెంకటేశ్వర స్వామి ప్రాంగణంలోని ఈరోజు ప్రత్యేకమైన పూజలు నిర్వహించి భక్తులకు కూడా మంచి మార్గాన్ని ఎంచుకొని ముందు వాడికి వేస్తే హనుమంతుని పేరు తలుచుకుంటే రోమాలు కదిలి రామా నామాన్ని చెప్పగలుగుతాము ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో చేశారు. ఈ కార్యక్రమంలోని గ్రామ సర్పంచ్ పామెన రాములు అర్చకులు శేషాద్రి, వేణు మాధవన్ తదితరులు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## నాడు చెప్పాడు.. నేడు ఇచ్చాడు

: వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 1 లక్ష విరాళం


అందజేసిన కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి



**మహాన్ న్యూస్,దుబ్బాక, మే 12:** సిద్దిపేట జిల్లా:మాట ఇస్తే తప్పని నైజం తనదని కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి మరోసారి నిరూపించుకున్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డులో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఆయన రూ. 1,00,000 (అక్షరాలా లక్ష రూపాయలు) విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

గత శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన రఘువర్ధన్ రెడ్డి, ఆలయ అభివృద్ధి పనుల కోసం లక్ష రూపాయలు అందజేస్తానని కమిటీ సభ్యులకు మరియు భక్తులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, నేడు ఆ మొత్తాన్ని స్వయంగా ఆలయ కమిటీకి అప్పగించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. రఘువర్ధన్ రెడ్డి గారికి, వారి కుటుంబ సభ్యులకు ఆ శ్రీ వేణుగోపాల స్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ధార్మిక సేవా కార్యక్రమాల పట్ల ఆయన చూపుతున్న ఆసక్తి, ఆలయాల అభివృద్ధికి అందిస్తున్న సహకారం గ్రామ ప్రజలందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. రాజకీయాల్లో ఉంటూనే ఆధ్యాత్మిక సేవా దృక్పథాన్ని చాటుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## నర్సుల దినోత్సవం




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేదీ 12/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్.మానవతా సేవలో మార్గదర్శకులైన నర్సులకు వందనం..ప్రజారోగ్య సంరక్షణలో వారి సేవలు అద్వితీయం, అసమానం..ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు ఆద్యురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ గారికి నివాళులు అర్పిస్తూ..అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా సేవా మూర్తులందరికీ శుభాభినందనలు

## ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు



**జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** కథలాపూర్ మండల కేంద్రంలోని గుండు పెరమండ్ల దేవాలయంలో మంగళవారం పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి స్వామివారికి సహస్రతములపాకుల అర్చన 516 అరటిపండ్లతో నివేదన సమర్పించారు అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి సర్పంచ్ శేఖర్ అర్చకులు పాల్గొన్నారు

## పలు వివాహా వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



కంచికచర్ల పట్టణం అంబేద్కర్ నగర్ లో శీలం విష్ణువర్ధన్ రావు గారి కుమారుని వివాహా కార్యక్రమం.దకంచికచర్ల మండలం కొత్తపేట గ్రామం లోని కల్వరి టెంపుల్ నందు మందా నాగేశ్వరరావు గారి కుమార్తె వివాహా కార్యక్రమం. నందిగామ పట్టణం 6వ వార్డు లో దర్శి అర్జున్ గారి కుమార్తె వివాహా ప్రదానం కార్యక్రమం. ఈ పై కార్యక్రమాల లో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## వేసవి దృశ్యా ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్న గ్రామ సర్పంచ్ కార్యదర్శి



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేదీ 12/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. చాక్ పల్లి గ్రామంలో నీటి ఎద్దడి నివారణ కోసం గ్రామపంచాయతీ నుండి తక్షణ చర్యలు చేపట్టారు గ్రామ సర్పంచ్ మాదరి సుధాకర్ పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో వార్డు లో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు వేసవి దృశ్య నీటిని పొదుపుగా వాడుకోవాలని గ్రామస్తులు నీటి సమస్యలు ఉంటే తక్షణం పాలకవర్గం దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు

## శ్రీ కామాఖ్య దేవి అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులుసానా సతీష్ బాబులి



**అమరావతి** : అష్టాదశ శక్తి పీఠాలలో అత్యంత ప్రముఖమైన అస్సాం రాష్ట్రంలోని గువాహటి నగర సమీప నీలాచల్ పర్వతంపై వెలసిన శ్రీ కామాఖ్య దేవి అమ్మవారిని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు గారితో కలిసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి దేవస్థాన అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దేశ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వారు అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనం అనంతరం ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యత గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపిన కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు భక్తులతో ఆప్యాయంగా ముచ్చటించారు.

## కొనుగోళ్లపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

సీఎం రేవంత్ రెడ్డి



**జగిత్యాల జిల్లా స్టాపర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** జగిత్యాల : ధాన్యం కొనుగోళ్లపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోళ్లపై మంగళవారం రోజున అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు జగిత్యాల కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు రైతులకు ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయాలలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



నందిగామ పట్టణం అనాసాగరం లోని ఆంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామ పెద్దలు, భక్తులు గుండాల బాలాజీ గారు, కర్రీ రవీంద్ర గారు,పాములపాటి రమేష్ గారు స్వామివారి జ్ఞాపిక తో జగన్మోహనరావు గారిని సన్మానించారు.

## నేడు నాచగోని వర్షిత్ గౌడ్ తొలి జన్మదిన వేడుకలు



సర్దార్ సర్వాయి పాపన్న వంశస్థుడు నాచగోని రాజయ్య గౌడ్ మనుమడు, రవి వరుణ్ గౌడ్ -- శివాని గౌడ్ దంపతుల కుమారుడు నాశగోని వర్షిత్ గౌడ్ తొలి జన్మదిన వేడుకలు నేడు (13వ తేదీన) హైదరాబాద్‌లో ఘనంగా జరగనున్నాయి. చిన్నారి వర్షిత్ గౌడ్ తన మొదటి పుట్టినరోజును కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోనున్నారు. ఈ ప్రత్యేక సందర్భంగా కుటుంబ సభ్యులు వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చిన్నారి జీవితంలో తొలి పుట్టినరోజు ఒక మధురమైన మైలురాయిగా నిలిచిపోవాలని, ఈ వేడుకను చిరస్మరణీయంగా మార్చాలని కుటుంబ పెద్దలు సంకల్పించారు. ఈ వేడుక హైదరాబాద్‌లోని నాగోల్ ప్రాంతంలోని హోటల్ ఎస్.వి.ఎన్ గ్రాండ్, క్రిస్టల్ హాల్, గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్వహించనున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారి వర్షిత్ గౌడ్‌ను ఆశీర్వదించి, ఈ ఆనంద క్షణాలను పంచుకోవాలని నాశగోని రాజయ్య గౌడ్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు. చిన్నారి వర్షిత్ గౌడ్ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## షాద్‌నగర్ పట్టణంలో జనగణన కార్యక్రమం ప్రారంభం



**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 12** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో జనగణన కార్యక్రమాన్ని మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రథమ పౌరుడు, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ జనగణన ప్రక్రియను ప్రారంభించి,గాంధీ నగర్ లో తన కుటుంబ వివరాలను నమోదు చేయించుకున్నారు. పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమ పథకాల అమలులో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబం సరైన వివరాలను అందించి అధికారులకు సహకరించాలని కోరారు. ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలను సేకరించే విధానం, నమోదు ప్రక్రియపై అధికారులకు సూచనలు అందించారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన జనాభా వివరాలు అందుబాటులోకి వస్తాయని, తద్వారా భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు ఉపయోగపడుతుందని ప్రథమ పౌరుడు తెలిపారు.
ప్రజలు జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని మున్సిపల్ అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బచ్చలి నరేష్ సూపర్వైజర్లు ఎన్యూమరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551